క్లుప్తంగా

విద్యుత్ మీటర్ల తనిఖీ



రుద్రూర్: మండల కేంద్రంలో ట్రాన్స్‌కో బృందం మంగళవారం పర్యటించి విద్యుత్ మీటర్లను తనిఖీ చేసింది. 50బృందాలు ఏర్పడి మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి విద్యుత్ మీటర్‌కు సీల్ వేసి ఉందా.. మీటర్ రీడింగ్ ఎలా ఉందని పరిశీలించారు. విద్యుత్ బకాయిలు ఏమేరకు ఉన్నాయి అనే విషయాలను తెలుసుకున్నారు. విద్యుత్ బిల్లు ఆన్‌లైన్‌లో చెల్లింపులపై అవగాహన కల్పించారు. సీల్ లేని మీటర్లకు సీల్ వేశారు.

సత్ప్రవర్తనపై అవగాహన



నవీపేట: మండలకేంద్రంలో మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఎస్సై రాజారెడ్డి సత్ప్రవర్తనపై అవగాహన కల్పించారు. ప్రవర్తనలో మార్పు వస్తే ఉన్నతాధికారులతో చర్చించి రౌడీషీట్ క్లోజ్ చేస్తామని సూచించారు. ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకుంటే మరిన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో మంగళవారం పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ పంపిణీ చేశారు. తహసీల్దార్ విక్రమ్, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఎంపీటీసీ పద్మ, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సామ వెంకట్‌రెడ్డి, బద్దం నర్సారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ



బాల్కొండ: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలో చేపట్టిన ఉపాధి హామీపనులపై నిర్వహించే సోషల్ ఆడిట్‌పై సిబ్బందికి శిక్షణ కార్యాక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఆర్పీ సుధాకర్ మాట్లాడుతూ.. చేపట్టిన పనుల్లో కొలతలు ఎలా తీసుకోవాలి అనే దానిపై వీఏఎస్ ఏలకు వివరించారు. మేట్ల సహాయం ఎలా పొందాలో సూచించారు. కార్యక్రమంలో డీఆర్పీలు, వీఎస్ఏలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి



నందిపేట్ (ఆర్మూర్): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు అభిలాష్ అన్నారు. డొంకేశ్వర్ మండలంలోని నికల్పూరు గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ మండల యువజన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ విభాగం అధ్యక్షుడిగా సాయిని ఏకగ్రీవంగా నియమించి, నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు ప్రశాంత్, సర్పంచ్ సంతోష్ రెడ్డి పురుషోత్తం సాయిరెడ్డి, సాగర్, సురేష్, ప్రసాద్, దిలీప్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



వేల్పూర్: మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాయలంలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆర్అండ్‌బీ, గృహనిర్మాణశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. పీఆర్‌టీయు నాయకులు తదితరులు ఉన్నారు.

కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో..

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఎంఈఓ ఆంధ్రయ్య, చౌట్‌పల్లి హెచ్ఎం గంగాధర్ ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెంజల్ మండల కేంద్రంలో..

రెంజల్(బోధన్): మండలకేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్లను ఎంపీపీ లోలపు రజని, జెడ్పీటీసీ, ఎంపీడీవో శంకర్, ఎంఈవో గణేశ్‌రావ్ ఆవిష్కరించారు. పీఆర్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధునిక బోధన పద్ధతులు పాటించాలి

- జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి నర్రా రామారావు
- ఆకట్టుకున్న టీఎల్‌ఎం మేళా

కోటగిరి: ఉపాధ్యాయుడు తన బోధనలో ఆధునిక పద్ధతులు పాటించాలని, దీంతో విద్యార్థుల్లో మేధోశక్తి పెంపొందుతుందని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి నర్రా రామారావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్లో మండలస్థాయి టీఎల్‌ఎం (బోధనాభ్యసన సామగ్రి)మేళా నిర్వహించారు. మేళాను ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రామారావు మాట్లాడుతూ.. వినూత్న ప్రయోగాలతో కూడిన బోధన విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేటట్లు తోడ్పడుతుందని తెలిపారు.

బోధన్: పట్టణంలోని రాకాసీపేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎల్‌ఎం మేళా నిర్వహించారు. ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్‌రెడ్డి, కమిషనర్ ఖమర్ అహ్మద్, ఎంఈవో నాగ్‌నాథ్ మేళాను ప్రారంభించారు. మండలంలోని ఉపాధ్యాయులు తయారు చేసిన 105 టీఎల్‌ఎం ప్రదర్శనలను వారు పరిశీలించారు.

రెంజల్(బోధన్): మండలంలోని సాటాపూర్ పాఠశాలలో టీఎల్‌ఎం మేళాను ఎంపీపీ లోలపు రజని, జెడ్పీటీసీ మేక విజయ, ఎంపీడీవో శంకర్, ఎంఈవో గణేశ్‌రావ్, సర్పంచ్ ఎఖార్‌పాష ప్రారంభించారు. పీఆర్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్కొండ: మెండోరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో టీఎల్‌ఎం మేళాను ఎంపీపీ సుకన్య ప్రారంభించారు. ఎంఈవో రాజేశ్వర్, నోడల్ అధికారి సాయన్న, తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల టీఎల్‌ఎం మేళాను ఎంపీపీ భీమజమున ప్రారంభించారు. మండల ప్రైమరీ స్కూళ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



వేల్పూర్‌లో టీఎల్‌ఎం మేళాలో బోధన సామగ్రిని పరిశీలిస్తున్న ఎంపీపీ భీమజమున





కోటగిరి మండలకేంద్రంలో టీఎల్‌ఎం మేళాలో బోధన సామగ్రిని పరిశీలిస్తున్న అధికారులు



సాటాపూర్‌లో..



బోధన్ పట్టణంలో..



మెండోరాలో..

లక్ష్యం నెరవేరేవరకు పోరాడుతాం



బోధన్ కోర్టు ఎదుట వంటా వార్పులో పాల్గొన్న న్యాయవాదులు

బోధన్: బోధన్‌ను జిల్లాగా ఏర్పాటు చేయాలనే లక్ష్యం నెరవేరేవరకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోరాడుతామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, న్యాయవాదులు అన్నారు. పట్టణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం 16వ రోజుకు చేరుకున్నాయి. న్యాయవాదులు రవీందర్, కళ్యాణి, శంకర్ దీక్షలో కూర్చున్నారు. ఈసందర్భంగా దీక్షా శిబిరం వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. పలు పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి న్యాయవాదుల పోరాటానికి మద్దతు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లను పునరుద్ధరించాలి

బోధన్: బోధన్– నిజామాబాద్ మార్గమధ్యలో మూసివేసిన శక్కర్‌నగర్, ఎడపల్లి రైల్వేస్టేషన్లను పునరుద్ధరించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం డివిజన్, వివిధ మండలాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం బోధన్ రైల్వే స్టేషన్ మాస్టర్‌కు వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా నాయకుడు గుమ్ముల గంగాధర్ మాట్లాడుతూ.. ఎడపల్లి, శక్కర్‌నగర్ రైల్వేస్టేషన్‌లను మూసివేయడం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీ అరవింద్ సమస్యపై స్పందించాలని పేర్కొన్నారు. సంఘం డివిజన్ కార్యదర్శి షేక్‌నసీర్, నాయకులు మల్లేష్, సుదర్శన్, హన్మాండ్లు, సిద్దపోశెట్టి, సుల్తాన్ సాయిలు, చిన్న పోశెట్టి, గంగాధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘు నాయకులు

సంతాప సభ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో మంగళవారం పీడీఎస్‌యూ, పీవైఎల్, పీవోడబ్ల్యూ, అరుణోదయ ఆధ్వర్యంలో సాంస్కృతిక సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సుబ్బారావు విప్లవ జోహార్లు అర్పిస్తూ సంతాప సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లానాయకుడు దేవరం అరుణోదయ నాయకుడు మాట్లాడుతూ.. సుబ్బారావు అడుగు జాడల్లో నడిచి ఆయన ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈనెల 5న ఆర్మూర్‌లో సుబ్బారావు సంతాప సభకు విద్యార్థులు, మేధావులు, నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు కిషన్, పీడీఎస్‌యూ నరేందర్, పద్మక్క, నాయకులు, నిఖిల్, వంశీ, మనోజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: మండలంలోని ఇస్సాపల్లి గ్రామంలో ఇరిగేషన్ స్థలాన్ని కబ్జాచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం ఇరిగేషన్ డీఈకి ఫిర్యాదు చేశారు. చెరువు సమీపంలో పొలాల కాలువ పక్కన సుమారు 50ప్లాట్లు ఉండగా.. గ్రామానికి చెంది ఓ వ్యక్తి ఇరిగేషన్‌కు సంబంధించిన 400 గజాల స్థలాన్ని కబ్జా చేయడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీంతో ఇరిగేషన్ స్థలం కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకొని, కబ్జాకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని కాలనీవాసులు కోరారు.



ఇరిగేషన్ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు

సరస్వతీమాతపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

నవీపేట: హిందువుల ఆరాధ్య దైవం సరస్వతీమాతపై రెంజర్ల రాజేష్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, వెంటనే అతడిపై కఠిన చర్యలు తీసుకోవాలని యంచ గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని యంచ గ్రామ రహదారిపై వారు రాస్తారోకో చేశారు. హిందూ దేవతలను దూషిస్తున్న వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. మాజీ ఉప సర్పంచ్ లాలుయాదవ్, యువకులు విజయ్, భూమయ్య, సంతోష్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



యంచలో రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు

పేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలి

కోటగిరి: అసలైన నిరుపేదలకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని, ప్రజాప్రతినిధుల మాటలు వింటూ పేదలకు ఇళ్లు అందకుండా చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు మంగళవారం కోటగిరి తహసీల్దార్ శ్రీకాంత్ రావును నిలదీశారు. మండలంలోని ఎత్తొండ గ్రామంలో ఊరూరా తిరిగి పేలాలు అమ్ముకుని జీవించే ఓ వ్యక్తి తహసీల్ కార్యాలయానికి ఎన్నిసార్లు వచ్చినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు బిల్లులు చెల్లించిన 28 గ్రామాల్లోని లబ్ధిదారుల జాబితాలను అందించడానికి హౌసింగ్ అధికారులు వణుకుతున్నారని మండిపడ్డారు. లిస్టులు ఇవ్వకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. రాత్రుళ్లు మొరం మాఫియా ఎత్తొండ, రాంపూర్ గుట్టలను మింగేస్తుంటే అధికారులెవరూ పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షాహీద్, ఎంపీటీసీలు గంగాధర్ దేశాయ్, కొట్టం మనోహర్, వహీద్ తదితరులు పాల్గొన్నారు.



అధికారులను ప్రశ్నిస్తున్న జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి యలమంచిలి శ్రీనివాస్, నాయకులు

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి







ఆర్మూర్‌లో సావిత్రిబాయిపూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు.. బోధన్ పట్టణంలో.. రెంజల్ మండల కేంద్రంలో..

అణగారిన వర్గాల ప్రజలు, మహిళల అభ్యున్నతి కోసం పోరాడిన సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలేకు ఉపాధ్యాయులు, వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం పూలే జయంతి సందర్భంగా ఆర్మూర్, బోధన్, బాల్కొండ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యాసంస్థలు, ప్రధాన చౌరస్తాల్లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆమె సేవలను కొనియాడారు. – సాక్షి నెట్‌వర్క్



వర్ని మండల కేంద్రంలో..



రామన్నపేట్ గ్రామంలో..



బుస్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో..



మాక్లూర్ మండలంలో..



బాల్కొండ మండలకేంద్రంలో..



పడగల్ హైస్కూల్‌లో..

నియామకం..

రెంజల్ ఆస్పత్రికి వైద్యులు..

రెంజల్(బోధన్): రెంజల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇద్దరు వైద్యులను నియమించగా మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సీనియర్ మెడికల్ అధికారి వినయ్‌కుమార్, జూనియర్ మెడికల్ ఆఫీసర్ సహిస్తాఫిర్దోస్‌లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నియమించారు. బాధ్యతలు తీసుకున్న డాక్టర్లకు వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. మండల ఆరోగ్యవిస్తరణ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

సర్వసమాజ్ సంఘం..



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ సర్వసమాజ్ నూతన అధ్యక్షుడిగా ఆకుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆరు పంతాల సదారులు, పెద్ద మనుషులు ఆకుల రాజును మంగళవారం కలిసి, శుభాకాంక్షలు తెలిపారు.

సమాచారం..

నేడు ముప్కాల్‌కు మంత్రి రాక..

బాల్కొండ: ముప్కాల్‌కు బుధవారం రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి రానున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులు, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేస్తారన్నారు. కార్యక్రమాలకు బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

5న బోధనోపకరణాల ప్రదర్శన

కమ్మర్‌పల్లి: మండలంలోని చౌట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బోధనోపకరణాల ప్రదర్శన(టీఎల్‌ఎం మేళా) నిర్వహించనున్నట్లు హెచ్ఎం కనక గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో బోధిస్తున్న ఉపాధ్యాయులు తమ సబ్జెక్ట్‌కు సంబంధించిన ప్రదర్శనతో హాజరు కావాలని కోరారు.

ఆధ్యాత్మికం..

చక్రేశ్వరాలయ హుండీ లెక్కింపు



బోధన్ : పట్టణంలోని చక్రేశ్వరాలయంలో మంగళవారం దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆలయ హుండీని లెక్కించారు. హుండీలో భక్తులు సమర్పించిన నగదు రూ. లక్షా 33 వేల 674 వచ్చాయని అధికారులు తెలిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ బుజ్జి, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ కమల, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

బోధన్: పట్టణంలోని వేంకటేశ్వర కాలనీలో మంగళవారం అయ్యప్ప స్వామి పడి పూజను ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వామి ఆలయ ప్రధాన అర్చకులు సంతోష్ మహారాజ్ ఆధ్వర్యంలో స్వాములు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, హారతులు ఇచ్చారు. అయ్యప్ప స్వాములు, భక్తులు ఉన్నారు.

సంక్షిప్తం

ఆలయానికి విరాళం అందజేత



బాల్కొండ: ముప్కాల్ మండలం రెంజర్ల ఉప సర్పంచ్ మగ్గిడి మోహన్‌రెడ్డి మంగళవారం కమ్మర్‌పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో నిర్మించనున్న అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ.25,116ల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు అయ్యప్ప భక్తులు ప్రశంస పత్రాన్ని అందజేశారు.

క్రీడాదుస్తుల వితరణ

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవానం నిజామాబాద్‌కు చెందిన డాక్టర్ రమేష్, అనిత దంపతులు క్రీడా దుస్తులను వితరణ చేశారు. హెచ్ఎం రాజేశ్వర్ గౌడ్, ఉపాధ్యాయులు రాజేందర్, శైలజ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



సుబ్బారావు సంస్మరణ సభ



నందిపేట్(ఆర్మూర్): మండలంలోని వెల్మాల్ గ్రామంలో మంగళవారం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ సుబ్బారావు సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సమాఖ్య ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర నాయకులు గంగాధర్, రాజలింగం, బైన మల్లయ్య, అనంతరావు, దేవయ్య, గంగారాం పాల్గొన్నారు.

కావూరి కృష్ణారావు తొలగింపు సరికాదు



మాక్లూర్: కమ్మసంఘం జిల్లా కార్యదర్శిగా ఉన్న కావూరి కృష్ణారావును ఏకపక్ష నిర్ణయంతో తొలగించడం సరికాదని మండలంలోని కొత్తపల్లి కమ్మసంఘం అధ్యక్షుడు వేములపల్లి సీతరామయ్య ఆరోపించారు. మంగళవారం కొత్తపల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కమ్మ సంఘానికి వ్యతిరేకంగా కృష్ణరావు తప్పులు చేస్తే వాటిని బహిర్గితం చేసి, అందరి నిర్ణయంమేరకు చర్యలు ఉండాలన్నారు. కృష్ణరావుపై తీసుకున్న చర్యలను వెనక్కి తీసుకోవాలన్నారు.